క్లుప్తంగా

చారిత్రక నాటకాన్ని నిర్దేశించిన ‘కోలాచలం’

కడప కల్చరల్ : సుప్రసిద్ధ నాటక రంగ పితామహులు కోలాచలం శ్రీనివాసరావు చారిత్రక నాటకాలతో ఆ రంగానికి దిశా దశ నిర్దేశించారని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. గురువారం కోలాచలం 172వ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కవి వెల్లాల వెంకటేశ్వరాచారి, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం కళాకారులు వెంకటసుబ్బయ్య, చిన్న నరసింహులును సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ గంగయ్య, మందల చిన్న చెన్నయ్య, మురళి, బాల ఓబయ్య, మొదలైన ప్రసిద్ధ రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



కేశాలను దానం చేసిన వారితో అతిథులు

కడప కోటిరెడ్డి సర్కిల్ : క్యాన్సర్ బాధితులకు విగ్గులను అందజేసేందుకు పెయిర్ ఫర్ హోప్ ఇండియా వారి సహకారంతో జేబీవీఎస్ ది ప్రిజైర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో కేశాలు దాన కార్యక్రమం, క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజేశ్విని మాట్లాడుతూ క్యాన్సర్ ఏవిధంగా వస్తుంది, దాన్ని ఎలా నిర్మూలించాలనే అంశాలపై వివరించారు. ఈ కేశాలు దానం చేసే కార్యక్రమం ద్వారా కొంతమందికైనా విగ్గులు అందజేయవచ్చునని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డీఎస్ఆర్ మనోహర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వలంటీర్ అశోక్ మాట్లాడుతూ కేశాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ఐ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దినేష్, సంస్థ సభ్యులు సిరి, కాశీ, కార్తీక్, తేజు, కీర్తనలతో పాటు 15మంది కేశాల దాతలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజల సమస్యలను ఆలకిస్తున్న పోలీసులు

కడప అర్బన్ : జిల్లా ఎస్పీ ఈ.జీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు జిల్లాలోని గ్రామాల్లో ‘పల్లె నిద్ర’ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా పరిస్థితులపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలు ఏమైనా ఉంటే చెబితే పరిష్కరిస్తామన్నారు. గొడవలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం గడపాలన్నారు.


పోస్టర్ల ఆవిష్కరణ



స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిబ్బంది

కడప ఎడ్యుకేషన్ : కడప నగర శివార్లలోని మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(మను) పాలిటెక్నిక్ క్యాంపస్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మీర్జా విలయత అలీబైగ్ మాట్లాడుతూ ఈ సర్వే ప్రధాన ఉద్దేశ్యం స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కల్పించడమేనన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మొహమ్మద్ సికిందర్ హుస్సేన్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్




పారిశుద్ధ్య కార్మికులకు చీరెలను అందచేస్తున్న అమానుల్లా

కడప ఎడ్యుకేషన్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని ముస్లిం మైనార్టీ నాయకుడు అమానుల్లా పేర్కొన్నారు. గురువారం కడప నగరం 27వ డివిజన్ గౌస్‌నగర్‌లో అమానుల్లా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేకే క్రీడా విద్యా సాంస్కృతిక సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు లయన్ పటాన్ ఖాదర్‌బాష, మైనార్టీ నాయకులు షేక్ సిజాత్, షఫీ ఉల్లా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుష్ప ‘గిరి ప్రదక్షిణ’కు రెండేళ్లు

- నేడు రెండవ వార్షికోత్సవం
- పర్యాటకంగా పెరిగిన భక్తులు, ఆదాయం
- అత్తిరాలలో కూడా..
- ఒంటిమిట్టలో నిర్వహణకు యత్నాలు



ప్రదక్షిణ చేస్తున్నది ఈ కొండ చుట్టే..

కడప కల్చరల్ : పుష్పగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణలు ప్రారంభమై రెండేళ్లు ముగిశాయి. ఈ నెల 14న పౌర్ణమి నాడు గిరి ప్రదర్శన నిర్వహించేందుకు పుష్పగిరి తీర్థ క్షేత్ర పరిరక్షణ సమితి ఏర్పాట్లు చేసింది. ఈ ద్వితీయ వార్షికోత్సవానికి శ్రీ మాతంగానంద గిరి స్వామి అతిథిగా రానున్నారు.

2023 మార్చి 1న తొలిసారిగా పుష్పగిరి ప్రస్తుత పీఠాధిపతి శ్రీ విద్యాశంకర భారతీస్వామి స్వయంగా పూజలు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటి నుంచి ఈ రెండేళ్లు ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ నిరంతరాయంగా కొనసాగుతోంది. దీనికి లభిస్తున్న స్పందన చూసి ఉమ్మడి కడప జిల్లాలోని అత్తిరాలలోని శ్రీ త్రైతేశ్వరస్వామి ఆలయం గల కొండకు కూడా ఇటీవల (గిరి) ప్రదక్షిణ మొదలైంది. అక్కడ కూడా ప్రతి పౌర్ణమికి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు. ఇక ఒంటిమిట్ట క్షేత్రంలో కూడా రామభక్తుడు వావిలికొలను సుబ్బారావు మందిరంగల శృంగి శైలం చుట్టూ గిరి ప్రదక్షిణ చేసేందుకు క్షేత్ర నిర్వాహకులు, తిరుమల–తిరుపతి దేవస్థానాల అధికారులు యత్నాలు చేస్తున్నారు. కొండచుట్టూ ప్రదక్షిణకు అనుకూలంగా రోడ్డు వేసేందుకు ఇటీవల ఇంజనీర్ల సర్వేకి ఆదేశించారు. అది పూర్తయి రోడ్డు సౌకర్యం కలిగితే ఒంటిమిట్టలో కూడా గిరి ప్రదక్షిణ జరిగే అవకాశం ఉంది.

■ పుష్పగిరిలో గిరి ప్రదక్షిణలు మొదలయ్యాక వస్తున్న భక్తుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు సౌకర్యం లేక మొదట్లో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నా స్థానిక భక్తుల సహకారంతో దాదాపు సగం దాక రోడ్డు నిర్మాణం జరిగింది. ముళ్ల పొదలతో ఉండిన ఆ ప్రాంతాన్ని నేడు మట్టి రోడ్డుతో ప్రదక్షిణకు అనుకూలంగా మార్చారు. భక్తుల సంఖ్య పెరగడంతో దుకాణాలు వెలుస్తున్నాయి. స్థానిక భక్తులు ప్రదక్షిణ చేస్తున్న వారికి దారిలో అక్కడక్కడ ఫలహారం, శీతల పానీయాలు, మంచినీరు, తిరిగి వచ్చాక అన్నదానం చేస్తున్నారు. న్యాయవాది, మాజీ పీపీ సట్టి భారవి ఆధ్వర్యంలో పుష్పగిరి తీర్థ క్షేత్ర ప్రదక్షిణ సమితి సభ్యులు రోడ్డు పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్యతోపాటు అక్కడి ఆలయాలను దర్శించుకునే భక్తులు కూడా పెరిగారు. దీంతో కొండపైనే కాకుండా గ్రామంలోని దేవాలయాలకు ఆదాయం పెరిగినట్లు తెలుస్తోంది. ఇక్కడ రోడ్డు అవసరం గురించి ఇటీవల గిరి ప్రదక్షిణ సమితి ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన దీనిపై దృష్టి సారించేందుకు అధికారులతో చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే భక్తులు సమీపంలోని పురాతన ఇంద్రనాథేశ్వర ఆలయం, గ్రామంలోని శివాలపల్లె శివాలయాలను కూడా దర్శించుకుంటున్నారు. దీంతో పుష్పగిరి పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.



రెండేళ్ల కిందట గిరి ప్రదక్షిణ ప్రారంభ సందర్భంగా శ్రీ విద్యాశంకర భారతీస్వామితో రవీంద్రనాథ్‌రెడ్డి (ఫైల్)

మొల్ల రచనల కోసం పరిశోధనలు అవసరం



నరాల రామారెడ్డిని ఘనంగా సత్కరిస్తున్న కార్యక్రమ నిర్వాహకులు

కడప కల్చరల్ : మొల్లమాంబ కేవలం రామాయణమే కాకుండా మరెన్నో రచనలు చేసి ఉంటుందని, వాటిని గుర్తించి వెలుగులోకి తెచ్చేందుకు పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని శతావధాని నరాల రామారెడ్డి అన్నారు. గురువారం మొల్ల జయంతి సందర్భంగా నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లోగల మొల్లమాంబ విగ్రహానికి పూలమాల అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఆమె రచనల గురించి ప్రస్తావించారు. నరాల రామారెడ్డి మాట్లాడుతూ మొల్ల 90 సంవత్సరాలకు పైగా జీవించి మొల్ల రామాయణం ఒక్కటే రాసిందంటే నమ్మశక్యంగా లేదని, ఇతర ఎన్నో రచనలు కూడా చేసి ఉంటుంద అన్నారు. మొల్ల పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు మాట్లాడారు. అనంతరం నరాల రామారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రామమూర్తి నాయుడు, నూనె నాగేష్, రాయుడు, వెంకట సుబ్బారెడ్డి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

మొల్ల ప్రభ ఆధ్వర్యంలో..

మొల్ల ప్రభ సేవా సమితి ఆధ్వర్యంలో కోటిరెడ్డిసర్కిల్‌లోని మొల్ల విగ్రహానికి సంస్థ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవా సమితి అధ్యక్షులు మల్లెల రామాంజనేయులు, కవిత విద్యా సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, బ్రౌన్ గ్రంథాలయ సహాయ పరిశోధకులు చింతకుంట శివారెడ్డి, కనకమహాలక్ష్మి విద్యామందిర్ కరస్పాండెంట్ లలితాభాయి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి రోడ్డును కాపాడండి



కార్పొరేషన్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న శివానందపురం వాసులు

కడప కార్పొరేషన్ : కబ్జాదారుల నుంచి రోడ్డును కాపాడాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శివానందపురం వాసులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లే అవుట్‌లో రోడ్డుగా ధ్రువీకరించబడి, 40 సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగిస్తూ, విద్యుత్ స్తంభాలు, మంచినీటి పైపు లైను, డ్రైనేజీ, అండర్ డ్రైనేజీ కాలువలు ఉన్న రోడ్డును భూబకాసురులు ఆక్రమించాలని చూడటం దారుణమన్నారు. శివానందపురం పరిసర ప్రాంతాలలోని స్థలాలకు రెక్కలు వచ్చాయని, మూడు, నాలుగు సంవత్సరాల నుండి భూకబ్జాదారులు అదును చూసి రహదారిని సైతం మింగేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు కార్పొరేషన్ మేనేజర్, డీసీపీ వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, నాయకులు విజయ్ కుమార్, శివరాం, అజయ్, జనార్ధన్, శివానందపురం ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

కమలాపురం నియోజకవర్గ మండల పార్టీ కమిటీల ఎంపిక

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలోని మండల పార్టీల కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

చెన్నూరు మండల కమిటీ..

ఉపాధ్యక్షులుగా సి.నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ప్రదీప్‌రెడ్డి, సిద్దవటం హరి, వై.మోహన్‌రెడ్డి, అబ్దుల్ రబ్, సెక్రటరీలుగా టి.చంద్ర యాదవ్, కమలాకర్‌రెడ్డి, ఎ.అజయ్‌భాస్కర్‌రెడ్డి, టి.రవీంద్రారెడ్డి, సుబ్బారెడ్డి (ఆర్ఎస్ఆర్), సభ్యులుగా ఎం.రమేష్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శివ, జిలానీ, రామాంజనేయులు, బి.రామ్మోహన్‌రెడ్డి, సంజీవ్, కర్ణయాదవ్, కాల్వ కొండారెడ్డి, బి.నాగయ్య, ఎ.పెద్దపుల్లయ్య, ఎల్.బాబు, బాలవీరమ్మ, కుమారరాజు, ఎస్.వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, బి.వెంకట సుబ్బయ్య, డి.జగన్నాథం, ఎస్.సురేష్, ఆర్.కొండారెడ్డిలను నియమించారు.

చింతకొమ్మదిన్నె..

ఉపాధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, నాగ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పి.పెంచల్ రెడ్డి, జి.ఓబుల్ రెడ్డి, డి.వెంకట రెడ్డి, కళాయాదవ్, సెక్రటరీలుగా సి.లక్ష్మి రెడ్డి, ఎ.వెంకటయ్య, బి.ఓబుల్ రెడ్డి, జి.సుబ్బరామి రెడ్డి, కె.రామచంద్ర, సభ్యులుగా వై.రాసుసుబ్బా రెడ్డి, ఎస్.అశోక్ కుమార్ రెడ్డి, బి.రామాంజనేయులు రెడ్డి, బి.సుబ్బారెడ్డి, జి.నరేంద్రా రెడ్డి, బి.విశ్వనాథ రెడ్డి, జి.వెంకట రెడ్డి, బి.నీలకంఠా రెడ్డి, ఓ.వెంకట రమణ, ఎస్.నాగరాజులను నియమించారు.

కమలాపురం..

ఉపాధ్యక్షులుగా నాగరాజు ఆచారి, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా శివకుమార్‌రెడ్డి, వి.మల్లికార్జునరెడ్డి, సురేష్ దాసరి, ఆంజనేయులు రెడ్డి, కార్యదర్శులుగా వెంకట సుబ్బారెడ్డి, వి.పత్రాప్‌రెడ్డి, చంద్రపాల్, ఓబుల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎస్, సభ్యులుగా విజయభాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, అబ్దుల్ షుకూర్, జి.రామకృష్ణారెడ్డి, చంటి, తిరుపాల్, చంద్ర, మురళీమోహన్‌రెడ్డి, శివరాం, మల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, విజయేంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఓబుల్ రామాంజనేయ రెడ్డి, ఎం.నారపురెడ్డిను నియమించారు.

పెండ్లిమర్రి ..

ఉపాధ్యక్షులుగా కె.నాగేంద్రా రెడ్డి, అమర్‌నాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జి.మోహన్ రెడ్డి, ఎస్.కృష్ణా రెడ్డి, కె.రామ్మోహన్ రెడ్డి, ఎం.భాస్కర్ రెడ్డి, సెక్రటరీలుగా సి.నాగిరెడ్డి, ఎం.గౌరీశంకర్ రెడ్డి, ఇ.లక్ష్మిరెడ్డి, ఎం.శివ యాదవ్, సుబ్బరామిరెడ్డి, సభ్యులుగా ఎ.సుబ్బారెడ్డి, ధనుంజయ రెడ్డి, రవీంద్రా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కె.రవీంద్రా రెడ్డి, సాయిప్రసాద్ రెడ్డి, ఎం.రవీంద్రా రెడ్డి, హుసేన్, వి.రవీంద్రా రెడ్డి, హుసేనయ్య, మదన్ కుమార్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డిలను నియమించారు.

వల్లూరు..

ఉపాధ్యక్షులుగా ఎస్.నాగిరెడ్డి, ఎం.వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఓబీ సుబ్బారెడ్డి, జి.వెంకట సుబ్బారెడ్డి, జి.నాగసుబ్బారెడ్డి, సి.నాదర్‌షావలీ, కార్యదర్శులుగా ఎ.గంగయ్య, ఎన్.శశిధర్‌రెడ్డి, కె.హరికేశవ రెడ్డి, కె.వెంకట్రామి రెడ్డి, సి.ఓబుల్ రెడ్డి, సభ్యులుగా ఎన్.శ్రీనివాసులు, వై.నాగేంద్ర, టి.రాజశేఖర్, ఎస్.కృష్ణారెడ్డి, బి.కరుణాకర్, సి.నారాయణరెడ్డి, ఎం.బుజ్జిబాబు, బి.చంద్రశేఖర్, పి.విశ్వనాథరెడ్డి, పి.లోకేశ్వర్‌రెడ్డి, పి.రఘురామయ్య, వి.వెంకటరాజ, ఎస్.మహబూబ్‌బాష, ఎల్.మునీంద్రారెడ్డి, డి.రాజులను నియమించారు.

వీరపునాయునిపల్లె..

ఉపాధ్యక్షులుగా శేఖర్‌రెడ్డి, వెంకట్రామి రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.శ్రీనివాసులురెడ్డి, రామచంద్రారెడ్డి, ఎన్.నాగిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శులుగా జి.సుబ్బారెడ్డి, ఎస్.శివసుమన్‌కుమార్ రెడ్డి, ఎల్.రాజమ్మ, రాఘవ, వీరయ్య, సభ్యులుగా ఎస్.నరేష్‌కుమార్‌రెడ్డి, ఎన్పీ శంభురెడ్డి, రామాంజనేయ రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, కె.పుల్లారెడ్డి, ఎన్.సురేంద్రయాదవ్, ఎన్.గోవిందరెడ్డి, విజయ్, ఐ.శంకర్ రెడ్డి, ఎన్.శివసంధ్య, బాదుల్లా, ఎస్.శంకర్‌రెడ్డి, ఎస్.వీరభద్రారెడ్డి, బి.ప్రసాద్‌రెడ్డి, గంగిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కె.మస్తాన్‌రెడ్డి, పి.నాగిరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, ఎ.రామాంజనేయరెడ్డి, ఎస్.శంభురెడ్డి, కె.బయపురెడ్డి, వీర నాగిరెడ్డి, ఆంజనేయరెడ్డి, రామాంజనేయులు, గంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, కె.సుదర్శన్‌రెడ్డి, కె.లక్షుమ్మ, గంగయ్య, సి.లక్ష్మయ్య, నానిరెడ్డి, వై.రామచంద్రారెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, మురళీధర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, మహేష్‌రెడ్డి, గంగాధర్, మహేష్, శ్రీనివాసులురెడ్డి, ఎల్వీ ప్రతాప్‌రెడ్డి, ఎల్.వాసుదేవరెడ్డి, చైతన్యరెడ్డి, శివారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్ యాదవ్, ఎన్.సుధాకర్‌రెడ్డి, జి.శ్రీనివాసులురెడ్డిలను నియమించారు.

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణ కాలుష్యం

కడప ఎడ్యుకేషన్ : ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం కాలుష్యం చెందుతుందని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాష అన్నారు. కడప కోటిరెడ్డి ప్రభుత్వ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై బృంద చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోస్టర్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శచీదేవి, డాక్టర్ విజయలక్ష్మీదేవి, డాక్టర్ స్వరూప, వాహిద, రిజ్వానా, మీనాకుమారి పాల్గొన్నారు.

సహజ వనరులపై అవగాహన ఉండాలి

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థి దశ నుంచే చిన్నారులు సహజ వనరుల పట్ల అవగాహన పెంచుకోవాలని డాక్టర్ వై. సావిత్రి పేర్కొన్నారు. కడప నగర శివార్లలోని కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో గురువారం ఒక రోజు కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వాతావరణంలో జరిగే మార్పులు, ఎదుర్కొంటున్న పరిణామాలు, మొక్కల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేంద్ర సింగ్, ప్రతిమ, పద్మజారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రసీదులు తప్పనిసరిగా పొందాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ కుమార్ రెడ్డి

కడప ఎడ్యుకేషన్ : వినియోగదారుడు కొనే వస్తువులు లేదా సేవలకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని కడప లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు వస్తువులు కొనే ముందు వాటి ధర, పరిమాణం, తయారీ తేదీ, తయారీ కంపెనీ అడ్రస్ వంటి వాటిని తప్పని సరిగా సరిచూసుకోవాలన్నారు. దీంతోపాటు ఖచ్చితంగా కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లులు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటి నాణ్యతలను పరిశీలించు కోవాలన్నారు. ఉప ప్రధాన ఆచార్యులు డాక్టర్.ఎం. రమేష్, వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ మధుసూదన్, వినియోగదారుల ఫోరం కృష్ణవేణి మాట్లాడుతూ బస్టాండ్, రైల్వే స్టేషన్లు, సినిమా థియేటర్లలో వస్తువులను ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేయాలన్నారు. ఎన్.సి.సి అధికారి కెప్టెన్. డాక్టర్ నీలయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు రెడ్డి బాష, రాధిక, లావణ్య, ఆర్థికశాఖ విభాగ అధిపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వీఆర్వో గురయ్యపై చర్యలు తీసుకోవాలి



జేసీకి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న సీపీఐ బృందం

కడప సెవెన్‌రోడ్స్ : పోరుమామిళ్ల మండలం, రంగ సముద్రం నర్సింగ్ పల్లి ఎస్సీ కాలనీ స్మశాన వాటికను ఆక్రమించాలని చూస్తున్న వీఆర్వో గురయ్య అలియాస్ బాలకృష్ణ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు కలెక్టరేట్‌లోని జిల్లా జాయింట్ కలెక్టర్ అతిది సింగ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ లో 443 లో 1.80 ఎకరాల భూమిలో 1981 సంవత్సరంలో సుమారు 70 కుటుంబాలకు చెందిన దళితులకు స్మశానానికి కేటాయించారన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన వీఆర్వో జక్కుల గురయ్య అలియాస్ బాలకృష్ణ, చిరంజీవి రెవెన్యూ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని గ్రామానికి సంబంధించిన స్మశానాన్ని ఆక్రమించి తన తల్లి రమణమ్మ పేరుతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్‌లైన్ చేసుకున్నారని తెలిపారు. వీఆర్వో ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని రెవిన్యూ అధికారులను ప్రలోభ పెట్టి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడమే కాకుండా, కబ్జాదారులకు కట్టబెట్టి కోట్లకు పడగలెత్తిన వీఆర్వో గురయ్యపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవి కుమార్, జానయ్య, భాస్కర్ సుబ్బరాయుడు, జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సీఐ ఈదురుబాష సూచించారు. గురువారం కడప అక్కాయపల్లె సాయికృష్ణ నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే బాధ్యతగా మెలగాలన్నారు.